



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 3 జూన్ 2025 పేజీలు 8


# అధిక పెట్టుబడులే... లక్ష్యం

- జలరవాణా-టూరిజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- టూరిజం, ఇన్ లాండ్ వాటర్ వేస్ ల సంయుక్త ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు
- రోడ్డు, రైల్ రవాణా ఛార్జీలతో పోల్చితే జల రవాణాకు ఖర్చు తక్కువ
- రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులు జల రవాణాలో ప్రముఖ పాత్ర వహిస్తాయి.
- ఏపీఐడబ్ల్యూఏ 2వ వార్షికోత్సవం సందర్భంగా బోట్ మారథాన్
- జల రవాణా రంగంలో పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి కల్పిస్తాము.
- రోడ్లు, భవనాలు, పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి. జనార్థన్ రెడ్డి






విజయవాడ బ్యూరో, జూన్ 2, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జలరవాణా ద్వారా అధిక పెట్టుబడులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, జల రవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖామంత్రి బి.సి.జనార్థన్ రెడ్డి అన్నారు. 2



మోడల్ పోలీసు స్టేషన్ ప్రారంభించడం

# చాలా సంతోషం

- కార్పొరేట్ కంపెనీలకు దీటుగా మోడల్ పోలీస్ స్టేషన్లను నిర్మిస్తాం
- టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ముందున్నారు ఏపీ పోలీసులు 2
- సత్యనారాయణపురం నూతన పోలీసుస్టేషన్‌ను ప్రారంభోత్సవంలో హోం మంత్రి వి.అనిత

సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా

# మసులా బీచ్ ఫెస్ట్

ఈ నెల 6, 7, 8 తేదీల్లో బీచ్ ఫెస్టివల్




- ఒక రోజు ముందుగా 5వ తేదీ నుండి నేషనల్ వాటర్ స్పోర్ట్స్
- బీచ్ ఫెస్టివల్ పోస్టర్‌ని ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర
- రాష్ట్రంలోనే తొలిసారిగా 3వ జాతీయ కియాకింగ్ పోటీలు వివరాలు 7లో...

మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠంపై

# ఎన్నో సందేహాలు

- చైర్మన్ పీఠం ఎస్సీలకు కేటాయించిన గెజిట్‌ను ఎలా మారుస్తారు?
- కొంతమంది స్వార్థ నాయకుల కోసం ప్రభుత్వ జీవోను సైతం మారుస్తారా ?
- దళితుల మనోభావాలను దెబ్బతీస్తున్న చైర్మన్ పీఠం మార్పు
- కుట్రపూరితంగా చైర్మన్ పీఠం మార్పు కోసం కృషి చేసిన వ్యక్తి చైర్మనా..?
- దళితులకు శాపంగా మారిన దళితుల పిలుపు తాతయ్య గెలుపు అనే నినాదం



జగ్గయ్యపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేసే క్రమంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన అన్ని మిగతా 2లో

# అధిక పెట్టుబడులే లక్ష్యం



(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పున్నమి ఘాట్ నుండి"బోట్ మారథాన్" కార్యక్రమంను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇన్ లాండ్ వాటర్ వేస్, టూరిజం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. దీంతో అటు ప్రభుత్వానికి ఆదాయం కలగడంతో పాటు ఇటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సాంప్రదాయ రవాణా మార్గాలైన రోడ్, రైల్ సరుకు రవాణా విధానాలతో పోల్చితే ఇన్ లాండ్ వాటర్ ట్రాన్స్ పోర్ట్ తక్కువ ఖర్చుతో కూడిన విధానమన్నారు. రోడ్డు రవాణాతో పోల్చితే జల రవాణా ద్వారా దాదాపు 50 శాతం తక్కువ ఖర్చుతో సరుకును గమ్యస్థానానికి చేర్చవచ్చన్నారు. అదీ కాకుండ రహదారి, రైల్ మార్గాలపై వాహనాల ట్రాఫిక్ ను కూడా తగ్గించవచ్చు అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.

దేశంలోనే రెండో అతి పెద్ద తీర ప్రాంతం కలిగిన మన రాష్ట్రంలో మొత్తం 1,555 కిలోమీటర్ల పరిధిలో నావిగేషన్ కు అనుకూలమైన జల మార్గాలు ఉన్నాయని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. వీటిలో 900 కిలోమీటర్ల వరకు జాతీయ జల మార్గాలు ఉండటం విశేషమన్నారు. ఈ జల మార్గాల ద్వారా పోర్ట్ కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. అంతేకాకుండ పర్యాటకానికి ఊతమిస్తుందన్నారు. పీపీపీ మోడల్ లో ఆయా ప్రాజెక్ట్ లను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇన్ లాండ్ క్రూయిజ్ టూరిజంను ప్రోత్సహించడం మా వ్యూహమన్నారు. ఇందులో భాగంగా రీజనల్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అలాగే రూ. 201.50 కోట్ల నిధుల సహాయం కోసం కేంద్రంకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ నిధులతో ఆర్ఓ–ఆర్ఓ టెర్మినల్స్, వాహనాల కు రూ. 153 కోట్లు, క్రూయిజ్ నౌకలు, డ్రెడ్జర్లు, డాక్ ఫెసిలిటీలకు, జల ఆధారిత టూరిజం మౌలిక వసతుల కల్పన చేపట్టనున్నామని మంత్రి తెలిపారు.


రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జల రవాణా మార్గాలను మూడింతలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ చర్యలు రాష్ట్ర ఆర్ధిక అభివృద్ధికి ఊతమిస్తాయని అన్నారు. రాష్ట్రంలోని జల రవాణా మార్గాలు.. జల రవాణాకు ఉన్న అపారమైన అవకాశాలపై ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించి అనంతరం అవసరమైన చర్యలు చేపడతామని వివరించారు. కృష్ణా, గోదావరి సహా నదులు, కాలువల్లో జలరవాణా చేపడతామని, జల రవాణా ద్వారా ప్రయాణికులను తక్కువ చార్జీతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతామని, జలరవాణా ద్వారా పలు మార్గాల్లో బొగ్గు, సిమెంట్, రవాణా ను చేపట్టనున్నామని తెలిపారు. మరీ ముఖ్యంగా జల రవాణా మార్గాలు పర్యావరణానికి అత్యంత అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్. శివప్రసాద్, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ సీఈ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠంపై ఎన్నో సందేహాలు

(మొదటిపేజీ తరువాయి)

వర్గాల వారికి సమన్యాయం చేయాలని వ్యూహంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక ప్రకారం రిజర్వేషన్లను అమలు చేస్తూ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులను కూడా సమన్వయం పరుస్తూ పాలన సాగించడం జరుగుతుంది. ఈ తరుణంలోనే అప్పట్లో జగ్గయ్యపేట వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠం ఎస్సీలకు కేటాయించినట్లుగా గతంలో ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. దానితో దళితులు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పై విశ్వాసంతో నమ్మకంతో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కానీ కొంతమంది దళిత ద్రోహులు తమ స్వార్థం కోసం ఎస్సీ రిజర్వుడు అయిన చైర్మన్ పీఠంపై కన్నేసి ఎలాగైనా ఎస్సీలకు చైర్మన్ పీఠం దక్కకుండా చేయాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తుంది.దీనితో సీఎం ఆశయాలకే తూట్లు పొడస్తూ దళితులకు అన్యాయం చేసే విధంగా వారి ఆలోచన ఉన్నట్లుగా తెలుస్తుంది. దళిత ద్రోహులుగా ఉన్న వ్యక్తికి స్థానిక నాయకులు వత్తాసు పలకటం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు.దళితుల పిలుపు –తాతయ్య గెలుపు అనే నినాదంతో నియోజకవర్గంలోని దళితులందరూ ఏకమై తాతయ్యను గెలిపించుకోవడం జరిగింది.అది దళితుల శాపంగా మారింది. ఎమ్మెల్యే ఎంపీ అగ్ర కులస్తుల కావడంతో నిమ్న కులస్తుల పట్ల వివక్షత చూపుతున్నారని విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. దళితుల మనోభావాలను దెబ్బతీసలా తన స్వార్థ రాజకీయ కోసం పార్టీకి చెడ్డ పేరు తెచ్చే వ్యక్తికి చైర్మన్ పీఠం ఇస్తే జగ్గయ్యపేటలోని దళితులు పార్టీకి దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. ఒక వ్యక్తి కోసం దళిత సామాజిక వర్గాన్ని అన్యాయం చేయటం స్థానిక నాయకులకు సరైన పద్ధతి కాదని వారు వాదిస్తున్నారు. ఈ విధంగా స్థానిక నాయకులు దళితులపై చిన్న చూపు, చులకన భావన, లేకుండా సమాజంలో దళితులకు కూడా మంచి గుర్తింపు ఇవ్వాలని వారు కోరుతున్నారు. రిజర్వ్ అయిన పదవుల్లో తప్ప మిగతా పదవులన్నీ అగ్రవర్గాలకే ప్రాధాన్యత ఉంది. అలాంటిది ఎస్సీ రిజర్వ్ అయిన వ్యవసాయం మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని మార్చి దళితులను అవమానపరచటం సరైన నిర్ణయం కాదని దళిత సంఘాలు కోరుతున్నాయి. దీనిపై దళిత నాయకులు పార్టీలకు అతీతంగా ఏకమై తమ ఉనికిని చాటుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, NTR DISTRICT
Present:- Sri Dr.G.LAKSHMISHA, I.A.S.,

Proc.No. DATMO/VJA/137/B/2024. Dt. 18.12.2024.

Sub:- Agrl.Mktg.Dept., - AMCs in NTR District – Rule of Reservation in the nominated post of Chairman to the AMCs – Finalization of Reservations - Orders issued – Regarding.

Ref:- 1.G.O.No.77 of BC Welfare (P) Department, Dt.27.09.2019.
2.Govt. Memo No.AGC01-MKTG/283/2024-Mktg.I, Dt.06.12.2024 of Agrl. And Co-operation (MKTG-I) Dept.
3.Endt.No. AGC05-11/106/2024,Dt.09.12.2024 of the Director of Agrl. Marketing, Govt. of A.P., Guntur.
4. Notefile approval Dt.18.12.2024 of the District Collector & Magistrate, NTR District, Vijayawada.


ORDER:

Under the circumstances explained vide references cited, the District Collector & Magistrate, NTR District hereby fixed the roster Points for the post of Chairman of Agricultural Market Committees in NTR District as shown below:

| S.No. | Name of the AMC | Name of the Constituency | Reservation Earmarked |
|---|---|---|---|
| 1 | Vijayawada | Mylavaram, Vijayawada West., Vijayawada Central & Vijayawada East | OC (G) |
| 2 | Mylavaram | Mylavaram | BC (W) |
| 3 | Tiruvuru | Tiruvuru | OC (W) |
| 4 | Nandigama | Nandigama | BC (G) |
| 5 | Kanchikacherla | Nandigama | OC (G) |
| 6 | Jaggaiahpeta | Jaggaiahpeta | SC (W) |

Collector & District Magistrate,
NTR District.

To
All Secretaries of AMCs NTR District.
Copy Submitted to the Director of Agrl.Marketing, Govt. of A.P., Guntur for favour of kind information.
Copy to the Regl. Joint Director of Marketing, Vijayawada for information.
Copy the Regl.Deputy Director of Marketing, Vijayawada for information.
Copy to the District Agri Trade & Marketing Officer, Vijayawada for necessary action.



# మోడల్ పోలీసు స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషం






**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ముత్యాలంపాడు స్ట్రీట్, జి.ఎస్.రాజు రోడ్ లో అత్యాదునిక సౌకర్యాలతో నిర్మించిన సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ భవనాన్ని సోమవారం రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా ప్రారంభించారు. ఈ పోలీసు స్టేషన్ లో అధికారుల రూమ్లు, సెంట్రీ, రిసెప్షన్, మహిళా హెల్ప్ డెస్క్ లతోపాటు సి.డి.ఆర్.అనాలసిస్, సైబర్ క్రైమ్, సి.సి.టి.ఎన్.ఎస్., ఎల్.హెచ్.ఎం.ఎస్, ఫెసియల్ రికగ్నైజేషన్ కెమెరా లు, మొదలగు విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటితోపాటు, సిబ్బంది కోసం జిమ్, పిల్లల కోసం ప్రత్యేకమైన ప్లే రూమ్ లను ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర హోంశాఖామంత్రి వంగ లపూడి అనిత, రాష్ట్ర డి.జి.పి. శ్రీహరీష్ కుమార్ గుప్తా, నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. కేశినేని శివనాద్ (చిన్ని), ఎం.ఎల్.ఏ. బొండా ఉమా మహేశ్వర రావు, డి.సి.పి.లు కె.జి.వి.సరిత, తిరుమలేశ్వర రెడ్డి, ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ..... సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది, టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ పోలీసులు ముందున్నారు, టెక్నాలజీ ద్వారా నేరాలకు ఏపిలో అడ్డుకట్ట వేస్తున్నాం. కార్పొరేట్ కంపెనీలకు దీటుగా మోడల్ పోలీస్ స్టేషన్లను ఇకపై నిర్మిస్తాం. హాట్ స్పాట్ లు ఎక్కువగా ఉన్న విజయవాడ లాంటి చోట పటిష్టమైన భద్రత అవసరం. ఎన్.టి.ఆర్.జిల్లా డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంది. ప్రజల భాగస్వామ్యంతో నేరాలను అరికడు తున్నాం. పోలీసు స్టేషన్‌కి ఫిర్యాదు దారులు వస్తె పరిసరాలు ప్రభావితం చేస్తాయి,పోలీసు స్టేషన్‌లో జిమ్,యోగా రూమ్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం, నేరస్తులకు భయం కలిగేలా ఏపి పోలీసుల పనితీరు ఉంది, విజయవాడలో గంజాయ్, బ్లేడ్ బ్యాచ్ లకు పోలీసులు చెక్ పెట్టారు, నేరాల నియంత్రణకు టెక్నాలజీ ఎంతో ఉపయోపడుతుంది, నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నారు, అది ఇన్విజిబుల్ పోలీసింగ్ తో సాధ్యం అవుతోంది, గంజాయ్ నిర్మూలనలో ఈగల్ టీమ్ పనితీరు బాగుంది, శాంతి,భద్రతలు రక్షించాల్సిన బాధ్యత పోలీసులకు ఉంటుంది, పోలీసులు కఠినంగా ఉంటేనే నేరాలు అదుపులో ఉంటాయి తెలియజేశారు. నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ..... ఈ రోజు ఈ పోలీసు స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనితకి, రాష్ట్ర డి.జి.పి. శ్రీహరీష్ కుమార్ గుప్తాకి, ఎం.పి. కేశినేని శివనాద్ (చిన్ని)కి, ఎం.ఎల్.ఏ. బొండా ఉమా మహేశ్వర రావుకి, డి.సి.పి.గార్లకు హృధయపూర్వక నమసుమాంజలి, ఈ రోజు చాలా మంచి పోలీసు స్టేషన్ చేయాలనే ఉద్దేశంతో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ నిర్మించిన ఈ భవనాన్ని మేడమ్ ప్రారంభించడం చాలా సంతోషం, ప్రభుత్వం పోలీసు ఎలా ఉండాలో నిర్ధేశిస్తున్న వేల శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసు శాఖ ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలనే ఉద్ధేశంతో ఈ ఒక పోలీసు స్టేషన్ లను మోడల్ పోలీసు స్టేషన్లు గా తీర్చిదిద్దాలనే కంకణం కట్టుకుని ఈ రోజు ఇక్కడ టెక్నాలజికల్ గా ముందుకు వెళుతూ ఎట్టి పరిస్థితులలో కూడా నేరస్థుడు నేరం చేయాలంటే భయపడేలాగ, నేరం జరిగితే కచ్చితంగా 24 గంటల లోపే నేరస్థుడిని గుర్తించేలాగా ఉద్దేశంతో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పనిచేస్తుంది. మీ కందరికి తెలుసు వినూత్నంగా సురక్షా కమిటీ ల ఏర్పాటు, వేల సి.సి.కెమెరాల ఏర్పాటు, ? ఈ–పహారా, సైబర్ పౌరులు, ?అస్త్రామ్, బాధితుల పరిహారం, క్లౌడ్ పెట్రోల్స్, ట్రాఫిక్ అంబాసిడర్లు, ఫాల్కన్, చేరువా, మొదలగు కార్యక్రమాలతో ప్రజలకు విశేష సేవలనిస్తు న్నాము. ఈ విధంగా టెక్నాలాజికల్ గా దేశంలోనే అత్యున్నంగా ఎదగాలనే పోలీసు శాఖ కృషి చేస్తుంది. ఆ సంధర్భంలో విజయవాడ నగరంలో ఎంధరో ధాతలు ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని చాటుకుంటూ పోలీసు శాఖకు అన్నీ వేళల సహాయా సహకారాలు అంధిస్తున్నారు. వారంధరికి ధన్యవాధాలు తెలియజేశారు.

ఈ సంధర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ... నగరంలో శాంతి భద్రత ల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు, డ్రోన్స్, పోలీస్ స్టేషన్ ఆధునీకరణకు సహరిస్తున్న దాతలకు ధన్యవాదాలు, హోం మినిస్టర్ అనిత ఆధ్వర్యంలో రాబోయే రెండు మూడు ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ మోడరన్ పోలీస్ స్టేషన్ అవుతుంది, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేతృత్వంలో కార్పొరేట్ కార్యాలయానికి దీటుగా సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది,త్వరలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ విభాగం లో రాష్ట్రం లోనే ఆదర్శవంతమైన జిల్లా గా తయారు అవుతుంది. ఈ నేపథ్యంలో మా ఆర్ట్స్ రవికుమార్ (చంటి), "కేశినేని డిజిటల్స్" కేశినేని సరళ కలిసి "మా కేశినేని ఛారిటీ" పేరిట ఇకపై అన్ని సేవా కార్యక్రమాలను విజయవాడ పోలీసు శాఖ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలనే సదుద్దేశంతో నూతన పోలీసు స్టేషన్ కు ఒక ఎల్ఈడీ స్క్రీన్ ను అంధించడంతోపాటు, అతి త్వరలో ప్రజలు వివిధ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చిన్నపిల్లలకు డ్రగ్స్, బెట్టింగ్, ఈవ్ టీజింగ్ వల్ల కలిగే హానులు, సైబర్ నేరాల ప్రభావం, ట్రాఫిక్ నియమాల గురించి వీడియోల రూపంలో అవగాహన కల్పించే విధం గా ఒక పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసిన వాహనాన్ని అంధించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంస్థ నిర్ణయాన్ని రాష్ట్ర హోంశాఖామంత్రి వి.అనిత, పోలీసు అధికారులు అభినందించారు.

### వెబ్‌బైల్ యాప్స్, కెఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఏఐ-అవగాహనతో మారడానికి

# “ఇండస్ట్రీ ఆన్ క్యాంపస్” చొరవను ప్రారంభించాయి




**విజయవాడ, జూన్ 2, మేజర్ న్యూస్:** కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన వెబ్‌బైల్ యాప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం (డీమ్డ్ టు బి) తో వ్యూహాత్మక భాగస్వామ్యంలో “ఇండస్ట్రీ ఆన్ క్యాంపస్” చొరవను నేడు ప్రకటించింది, ఇది డిజిటల్, కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను క్యాంపస్‌లోని విద్యార్థుల విద్యా అభ్యాసంలో నేరుగా అనుసంధానిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, విజయవాడలో సెంటర్ ఫర్ డిజిటల్, ఏఐ ఎక్సలెన్స్ స్థాపించబడుతుంది. ఈ కేంద్రం నగరం, ఆంధ్రప్రదేశ్ రెండింటినీ డిజిటల్, ఏఐ టెక్నాలజీలలో ప్రపంచ ఆవిష్కరణలకు గమ్యస్థానంగా ఉంచడానికి రూపొందించబడింది. రాబోయే రెండు సంవత్సరాలలో, ఈ సహకారం 1,000 కంటే ఎక్కువ హై-స్కిల్ ఇంజనీరింగ్ స్థానాలను సృష్టించాలని అంచనా వేయబడింది, ఈ ప్రాంతానికి ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది, భారతదేశం యొక్క వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ప్రతిభ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తుంది. విద్యాభ్యాసం, పరిశ్రమ డిమాండ్ల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఈ చొరవ ఒక ముందడుగు. మే 30, 2025న విజయవాడలో జరిగిన ‘ఇండస్ట్రీ ఆన్ క్యాంపస్’ చొరవ ప్రారంభంలో కెఫిన్ టెక్నాలజీస్, వెబ్‌సైల్ యాప్‌లు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కేఎల్ విశ్వవిద్యాలయం నుండి నాయకత్వ బృందాలు, కీలక వాటాదారులతో కలిసి పాల్గొన్నాయి. ఈ ప్రారంభం గురించి వ్యాఖ్యానిస్తూ, వెబ్‌బైల్ యాప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నజీష్ హుస్సేన్ మీర్ మాట్లాడుతూ, “విజయవాడను డిజిటల్, ఏఐ ఎక్సలెన్స్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో వై కోడ్‌ఒక ప్రధాన అడుగు. కెఫిన్ టెక్నాలజీస్ నాయకత్వం, దార్శనికతతో, ఈ చొరవ 1,000 అధిక-నైపుణ్య ఉద్యోగాలను సృష్టిస్తుంది, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభ యొక్క బలమైన పైప్‌లైన్‌ను నిర్మిస్తుంది. కేఎల్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా, ఈ ప్రాంతంలో శాశ్వత ప్రభావాన్ని సృష్టించడానికి విద్యాసంస్థ, పరిశ్రమ, ఆవిష్కరణలు కలిసి రావడాన్ని చూడటం చాలా అర్థవంతంగా ఉంది.” “ఈ చొరవ సహకార ఆవిష్కరణ శక్తిపై మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. అట్టడుగు స్థాయిలో ప్రతిభ అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడం ద్వారా, మేము భారతదేశ సాంకేతిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి అవసరమైన నైపుణ్యాలతో మా భవిష్యత్ శ్రామిక శక్తి సన్నద్ధమైందని కూడా నిర్ధారిస్తున్నాము. కేఎల్ విశ్వవిద్యాలయంతో ఈ భాగస్వామ్యం అన్ని వాటాదారులకు స్థిరమైన, దీర్ఘకాలిక విలువను నిర్మించడానికి మా నిబద్ధతకు నిదర్శనం.” వై కోడ్ విశ్వవిద్యాలయం యొక్క పాఠ్యాంశాల్లో పూర్తిగా విలీనం చేయబడుతుంది, విద్యార్థులు నిజమైన పరిశ్రమ దృశ్యాలతో ఆచరణాత్మక అనుభవాన్ని పొందేలా చేస్తుంది, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో నైపుణ్యం కలిగిన నిపుణుల కీలకమైన అవసరాన్ని పరిష్కరిస్తుంది. ఈ పాఠ్యాంశ ఏకీకరణ అంటే విద్యార్థులు డిజిటల్, ఏఐ సాంకేతికతలలో మార్కెట్ డిమాండ్లను నేరుగా తీర్చే ఆచరణాత్మక, ఉద్యోగ-సిద్ధ నైపుణ్యాలతో పట్టభద్రులవుతారు. ఈ చొరవకు కేంద్రంగా విజయవాడ ఎంపిక కావడం వల్ల నగరం యొక్క బలమైన ప్రతిభ పర్యావరణ వ్యవస్థ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అద్భుతమైన కనెక్టివిటీని ప్రభావితం చేస్తుంది. ఈ అంశాలు భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక డిజిటల్ పరివర్తన ప్రయాణానికి మద్దతు ఇస్తూనే డిజిటల్ ఆవిష్కరణలను పెంపొందించడానికి, ప్రపంచ సాంకేతిక భాగస్వామ్యాలను ఆకర్షించడానికి దీనిని సరైన ప్రదేశంగా చేస్తాయి. ఈ చొరవ, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి కోసం స్థిరమైన పర్యావరణ వ్యవస్థలను నిర్మిస్తూనే అర్థవంతమైన ప్రభావాన్ని చూపే సాంకేతిక పరిష్కారాలను సృష్టించాలనే వెబ్‌బైల్ యాప్స్ దార్శనికతకు సంపూర్ణంగా అనుగుణంగా ఉంటుంది.

# అర్చకుడిపై దాడికి యత్నం






### పోలీసులను సైతం అసభ్య పదజాలంతో దూషణ

### జేబులో కోడి కత్తితో హల్చల్

### కోడి కత్తి స్వాధీనం చేసుకున్న సిఐ

**పెడన, మేజర్ న్యూస్:** నిత్యం భగవత్ నామస్మరణ తప్ప మరొకటి తెలియని అర్చకుని పై అతని కుటుంబ సభ్యులపై అర్ధరాత్రి దాడికి ప్రయత్నించిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం స్థానిక తోటములా సెంటర్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకుని, ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులపై గంజాల సాయి అనే యువకుడు తన అనుచరులతో దాడికి యత్నించాడు. ఇటీవల హనుమజ్జయంతి వేడుకలలో భాగంగా ఆలయం వద్ద 29వ తేదీ గురువారం ప్రత్యేక హోమాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించి భారీ అన్న సమారాధన చేశారు. అనంతరం శనివారం అర్ధరాత్రి గంజాల సాయి అనే యువకుడు పూటుగా మద్యం సేవించి ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆంజనేయస్వామి గుడి అర్చకులు ఇంటి మీదకి దాడికి ప్రయత్నించాడు. రాళ్లతో అర్చకుని ఇంటిపై తలుపుల మీద వేయడమే కాక అసభ్య పదజాలంతో అతని భార్యను తల్లిని కూతురిని దూషించాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే సమయానికి సాయి అక్కడ నుండి వెళ్లిపోయాడన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న సాయి ఆలయ కమిటీ సభ్యులను అర్చకులను ఆదివారం ఉదయం ఆలయం వద్దకు వచ్చి సాయంత్రం లోపు మీరు వాపసు తీసుకోకపోతే మీ సంగతి చూస్తానని బెదిరించారని ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం సుమారు6 గంటల సమయంలో ఒక ఆవు దూడను తీసుకొచ్చి ఆలయానికి అడ్డంగా కట్టేయడంతో ఆలయంలో ధూపదీప నైవేద్యాలు, స్వామి వారి దర్శించుకోవడానికి వచ్చిన మహిళలు భక్తులు తిరిగి వెళ్ళిపోయారు. అక్కడ సాయి చేసిన హల్చల్ చూసి భక్తులు భయభ్రాంతులకు గురయ్యామన్నారు. దీంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. ఈ ఆలయం నిర్మించి సుమారు 25 సంవత్సరాల గడుస్తున్న ఎన్నడు ఇటువంటి సంఘటన జరగలేదని అక్కడి ప్రజలు చెబుతున్నారు. మండల పరిధిలో ఒక అమ్మవారి జాతర మహోత్సవాలలో బందోబస్తు కి పోలీసు సిబ్బందిక వెళ్లడంతో స్టేషన్ లో ఉన్న ఒకే ఒక కానిస్టేబుల్ ఉండటంవల్ల అతనే ఆలయం వద్దకు వచ్చారు. అక్కడ సాయి తన అనుచరులతో రగడ రగడ చేస్తూ చుట్టుపక్కల వాళ్లకు భయభ్రాంతులకు గురి అయ్యేలా ప్రవర్తిస్తూ ఉన్నాడని స్థానికులు వాపోయారు. దీంతో అతనిని వారించి స్టేషన్కు తరలించే ప్రయత్నంలో కానిస్టేబుల్ పై కూడా తిరగబడ్డాడని స్థానికులు తెలిపారు. అంతేగాక అసభ్య పదజాలంతో కానిస్టేబుల్ పై సాయి అతని అనుచరులు విరుచుకుపడ్డారని అన్నారు. ఎట్టకేలకు స్టేషన్కు తీసుకు వెళ్ళగా బందర్ రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ ఇరువురిని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనుమానంతో సాయిని పరిశీలించగా అతని జేబులో కోడికత్తి దొరకటం గమనార్హం. కోడికత్తిని జేబులో పెట్టుకుని ఇటువంటి పనులు చేస్తున్న అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు. వెంటనే సాయిని కస్టడీకి తీసుకొని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎస్ఐ సత్యనారాయణ ను సిఐ ఆదేశించారు. నిత్యం భగవంతుడు సేవ చేసుకున్న అర్చకులపై దాడి చేయటం పెడన పురోహిత సంఘం తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇటువంటి వ్యక్తిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




### హ్యాపీడెంట్ ‘చమ్ కింగ్ గుమ్ చమ్ కా ముస్కాన్, జగ్ మగ్ జహాన్’ క్యాంపెయిన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా కుటుంబానికి చెందిన చ్యూయింగ్ గమ్ లలో ఒకటైన హ్యాపీడెంట్ ఒక సరికొత్త యాడ్ ఫిల్మ్ ను విడుదల చేసింది. ఈ కొత్త క్యాంపెయిన్ ‘చమ్ కింగ్ గమ్: చమ్కా ముస్కాన్, జగమగ్ జహాన్’, కాంతులు చిమ్మే చిరునవ్వులో మహిమను, కల్పనా శక్తికి స్ఫూర్తినిచ్చే దానిలోని శక్తిని, కళ్ళను ఆకట్టుకునే ఒక గొప్ప కథా ప్రపంచానికి ప్రేక్షకులను ఆకట్టుకునే ఒక తాజా, సినిమా తరహా లెన్స్ తో బ్రాండ్ తన చారిత్రాత్మకమైన స్టోరీ టెల్లింగ్ (కథను చెప్పే) శక్తిని పునరుత్తేజింపజేసుకుంది. మెక్ కాన్ వరల్డ్ గ్రూప్ ఇండియా వారు ఇతివృత్తం కూర్చిన ఈ క్యాంపెయిన్ కు ప్రఖ్యాత క్రియేటివ్ లీడర్ ప్రసూన్ జోషి నేతృత్వం వహించారు. బాలీవుడ్ లో ప్రఖ్యాతిగాంచిన సంగీతకారుడు, శాంతనూ మొయిత్రా దీనిని స్వరపరిచారు.

### రోగనిరోధక శక్తిని సహజసిద్ధంగా పెంచే ఆహారాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** బాదం, పసుపు, అల్లం వంటి పోషకాలు అధికంగా ఉండే సూపర్ ఫుడ్‌లను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవటంతో పాటుగా కోవిడ్ వంటి విపత్కర సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గణనీయంగా సహాయపడుతుందని పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ సూచిస్తున్నారు. కాలిఫోర్నియా బాదం, పసుపు, అల్లం, వెల్లుల్లి, సిట్రస్ పండ్లు, బొప్పాయి రోగనిరోధక శక్తిని పెంచే సూపర్ ఫుడ్‌లుగా డాక్టర్ రోహిణి సిఫార్సు చేస్తున్నారు. కాలానుగుణ ఆరోగ్య సమస్యల నుండి రక్షణ కల్పించడానికి, మొత్తం శ్రేయస్సును కాపాడుకోవడానికి ఫ్లూ సీజన్‌లో బాదం వంటి ఈ సూపర్ ఫుడ్‌లను ఆహారంలో చేర్చుకోవాలని డాక్టర్ పాటిల్ సూచించారు.

### హైదరాబాద్, బెంగళూరులో శామ్‌సంగ్ ‘సాల్వ్ ఫర్ టుమారో’ కార్యక్రమం




**గుంటూరు మేజర్ న్యూస్ :** శామ్‌సంగ్ ‘సాల్వ్ ఫర్ టుమారో’ సీజన్ 4 దక్షిణ భారతదేశానికి విస్తరించింది. ఈ కార్యక్రమం యువత ఆ ద ్ా రి త ఆవిష్కరణలకు దోహదపడుతూ, సామాజిక ప్రభావాన్ని కలిగించే పరిష్కారాలను ప్రోత్సహిస్తోంది. హైదరాబాద్‌లోని ప్రగతిశీల విద్యాసంస్థల్లో, బెంగళూరులోని ప్రముఖ టెక్నాలజీ కేంద్రాల్లో విద్యార్థులు సానుభూతి, ప్రయోజనం, డిజైన్ థింకింగ్ సూత్రాల ఆధారంగా స్థానిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు ముందుకొస్తున్నారు. సాల్వ్ ఫర్ టుమారో భారతదేశం అంతటా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, ఇది తన పరిధిని విస్తరించడమే కాదు.. కొత్త అవకాశాలను అన్లాక్ చేస్తోంది. హైదరాబాద్ నుండి బెంగళూరు వరకు.. త్వరలో ఈశాన్య ప్రాంతాలకు ఈ కార్యక్రమం విద్యార్థుల నేతృత్వంలోని ఆవిష్కరణలతో కూడిన భవిష్యత్తును పెంపొందిస్తోంది.

### ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యార్థుల ప్రతిభ

#### పదివేల లోపు ర్యాంకులు సాధించిన ఆరుగురు విద్యార్థులు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐఐటి అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యార్థులు పదివేల లోపు ర్యాంకులు సాధించారని శ్రీశ్రీనివాస గ్రావిటీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డి.కౌషిక్ 1174వ ర్యాంకు, కె.మహేష్ 4,518వ ర్యాంకు వివిధ కేటగిరిల్లో 6 ర్యాంకులు తమ విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ క్వాలిఫై సాధించిన విద్యార్థులను ర్యాంకులు సాధించడంలో వారి ఉన్నతికి పాటు పడిన అధ్యాపకులను పరుచూరి శ్రీనివాసరావు అభినందించారు. పది వేల లోపు 6 ర్యాంకులు తమ విద్యార్థులు సాధించడం గర్వకారణమన్నారు.



## కనపర్తిని సత్కరించిన మాజేరు నేతలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడిగా నియోజ కవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు విశేషంగా కృషి చేస్తున్న కనపర్తి శ్రీనివాసరావును చల్లపల్లి మండలం మాజేరు గ్రామతెలుగుదేశం నేతలు ఘనంగా సత్కరించారు. సోమవారం స్థానిక నియోజకవర్గ టీడీపీ కార్యాల యంలో కనపర్తిని మర్యాదపూర్వకంగా కలసిన మాజేరు తెలుగుదేశం నేతలు స్థానిక ప్రజా సమస్యలు వివరించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం కడప మహానాడు విజయవంతం అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మట్టా నర్సయ్య, చిల్లిముంత శ్రీనివాసరావు,యార్లగడ్డ శేష, మోతుకూరి అంకలరావు,ఒగ్గు కోటయ్య,కాకర్ల దుర్గా నాగేశ్వరరావు,శొంఠి శివయ్య, యార్లగడ్డ రుక్మనేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన విప్ సౌమ్య



**నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్ :** పట్టణం లోని గవర్నమెంట్ డివి ఆర్ ఏరియా హాస్పిట ల్‌లో ఫార్మర్స్ ఫౌండే షన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, హాస్పి టల్ సిబ్బంది, కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్స్ ఫౌండేషన్ ప్రెసి డెంట్ యలమంచి సుధీర్ బాబు, కుటమి నాయకులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో పుట్టినరోజు వేడుకలలో విప్ సౌమ్య



**నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్ :** పట్టణం లోని రైతు బజార్ అన్నా క్యాంటీన్‌లో సోమవారం కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు మనమరాలి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ ప్రారంభించి అన్నా క్యాంటీన్ నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, జూన్ 2,మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం లో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానము (శ్రీ ధనశైల సీతారామ స్వామి దేవస్థానం, పెద్ద రామాలయంలో) త్రయా హ్నిక ఏక కుండాత్మక శ్రీ భగవ ద్రామానుజ, శ్రీ శఠకోప, శ్రీ గోదా, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి సహిత శ్రీ సీతాలక్ష్మణ హనుమత్సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి జీర్ణోద్ధరణ ప్రయు క్త నూతన శిలామయ అలయ యంత్ర విగ్రహ ధ్వజస్తంభ గర్భాలయ విమాన శిఖర కలశ ప్రతిష్ఠ మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం చిన్నబాబు దంపతుల సమేతంగా పాల్గొన్నారు అని ఆలయ కార్యనిర్వాహణాధికారి హరి దుర్గా నాగేశ్వరరావు తెలిపారు..

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి





**నందివాడ, మేజర్ న్యూస్:** ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని, యోగ ప్రాముఖ్యతపై నేటి యువతరం అవగాహన కలిగి ఉండా లని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వ ర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో యోగాంధ్ర -2025 కార్యక్రమాలు సోమవారం ఉదయం ఘనంగా జరిగాయి. సందడి వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఐదువేల మందికి పైగా ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తదితర అధికార ప్రముఖులు యోగాంధ్రలో పాల్గొని ఆసనాలు వేస్తూ... యోగా క్రియలను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... యోగా విశిష్ట తను ప్రజలందరికీ తెలియజేసేలా గుడివాడలో ఇంత పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం జరగడంపై హర్షం వ్యక్తం చేశారు. వేడుకల్లో వేలాదిగా పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వజ్రాయుధమని, దీనిని మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎంతో విశిష్టత కలిగిన యోగాపై నేటి యువతరం అవగాహన కలిగి ఉండాలని సూచించారు.యోగాను ఒక నెల రోజులు పాటు క్రమం తప్పకుండా సాధన చేస్తే, తర్వాత నుంచి అది నిరంతర ప్రక్రియగా మారుతుందని, ఆ లక్ష్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోం దన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. అనంతరం కలెక్టర్ బాలాజీ ఇతర అధికార ప్రముఖులను ఎమ్మెల్యే రాము శాలువాలతో గౌరవ సత్కారం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించిన యోగా థిమ్ వీడియో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ చంద్రశేఖర్ రావు, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, గుడివాడ డివిస్పి ధీరజ్ వినీల్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పెద్ద సంఖ్యలో యువత, వివిధ స్వచ్ఛంద సామాజిక సంస్థల సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## దళిత, మైనారిటీలపై పోలీసుల దాడి దుర్మార్గం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** తెనాలిలో దళిత యువకులపై పోలీసులు చేసిన దాడిని అసోసియే షన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టి యన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు జాన్ బెన్నీ లింగం ఖండించారు. జాన్ బెన్నీ లింగం మాట్లా డుతూ దళితులు, మైనార్టీ లపై జరిగిన దాడి దుర్మార్గమని, దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. తెనాలి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాం, కోర్టులో రిట్ కూడా వేసామని, జాన్ విక్టర్, రాకేష్, కరిముల్లా అనే వ్యక్తులు గంజాయి సేవించి కానిస్టేబుల్ పై దాడి చేశారని ఏ ఆధారంతో ప్రచారం చేస్తున్నారని, అరెస్ట్ చేసిన తర్వాత పోలీసులు యువకులకు వైద్య పరీక్షలు చేసారా? అని ప్రశ్నించారు. ఈ వివాదానికి కారణమైన, కాని స్టేబుల్ చిరంజీవి ఇచ్చిన పిర్యాదులో యువకులు గంజాయి సేవించారని పేర్కొలేదని, కేవలం దళితులను, మైనారిటీలను అణగదొక్కాలనే కుట్ర పూరితమైన ఉద్దేశంతో నడిరోడ్డుపై పశువులను కొట్టినట్లు దాడి చేశారన్నారు. కా నిస్టేబుల్ చిరంజీవిని చంపబోయారంటూ ప్రచారం చేస్తున్నార కానీ దళిత యువ కులను నడిరోడ్డుపై కొడుతున్నప్పుడు ఇదే చిరంజీవి సంపూర్ణ ఆరోగ్యంతో వీడియోలో కనిపిస్తు న్నాడని జాన్ బెన్నీ అన్నారు. జరిగిన తప్పును సరిదిద్దాల్సింది పోయి బాధితులపై నిందలు వేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని, ఇతర పార్టీల్లోని దళిత సోదరులు జరిగిన అన్యాయంపై స్పందించి, దళితులపై జరుగుతున్న అన్యాయంపై అందరూ ఏకతాటిపైకి రావాలని కోరుతూ, బాధిత సోదరులకు న్యాయం జరిగే వరకూ ఏఐసీసీ ఆధ్వర్యంలో పోరాడతామంటూ, అమాయక దళిత యువకులపై దాడి చేసిన ఇద్దరు సీఐలు, దాడిలో పాల్గొన్న పోలీసులను సస్పెండ్ చేసి, చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం డిమాండ్ చేసారు.

## ఇబ్రహీంపట్నంలో బాలుడు సైకిల్‌పై జరిగిన సంఘటన సిగ్గుచేటు

### మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ ఖండన



**నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్:** ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ కుమారుడి వివాహ వేడుకలో బాలుడి సైకిల్ సంఘటనను టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి ఖండించారు. సోమవారం నందిగామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రికా విలేకరులతో వీరంకి వీరాస్వామి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేదిక వద్ద వైసీపీ శ్రేణుల ఆగడాలు మరి శృతి మించాయని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ పేర్కొన్నారు.జగదీష్ అనే ఒక చిన్నారి సైకిల్ ను లాక్కొని గాల్లోకి ఎగరేసి ఆ చిన్నారి జగదీష్ తన సైకిల్ తనకి ఇవ్వమని ఏడుస్తూ, వేడుకుంటున్నా కాళ్లతో తొక్కి పైశాచిగా ఆనందం పొందారనీ వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో,ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం వైసిపి వాళ్ళు పనిచేస్తున్నారని, అందుకే, నాటికి, నేటికి, ఎప్పటికీ అది ఒక సైకో పార్టీ అని,వాళ్ళ పార్టీలో ఉన్న నాయకులు సైకోలు అనీ, వాళ్ళకి ప్రజలు బుద్ది చెప్పిన వాళ్లు మారారని అన్నారు.మరింతగా అర్థం చేసుకోవాలని వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఈ సంఘటన పై పోలీసు వారు విచారించి ఆసైకోలపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీలు కూటమిగా ఎన్నికల బరిలో దిగి రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నేటికీ హామీలను నెరవేర్చలేదని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు మేకల దేవిద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏ కొండూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ రాజ్ కుమార్ కు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని దేవిద్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామాలలో సెంటున్నర పట్టణాలలో సెంటు ఇంటి నివేసిన స్థలం మంజూరు చేశారన్నారు. ఆనాడు సిపిఐ ఆధ్వర్యంలో గ్రామాలలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇంటి నివేషన స్థలం ఇవ్వాలని పోరాట ఫలితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇస్తామని జీవోను అమలు చేసి నేటికి పది నెలలు కావస్తున్న నివేషణ స్థలాలు ఇవ్వలేదన్నారు. తక్షణమే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు ప్రారంభించిన పోరాటం ఇంటి నివేశన స్థలం లేని ప్రతి పేదవాడికి స్థలం ఇప్పించే వరకు కొనసాగు తుందని సమిష్టిగా ఈ పోరాటాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, సిపిఐ మండల కమిటీ సభ్యులు తేళ్లూరి సంగీతరావు, సగ్గుర్తి కుమారి, కోల లక్ష్మీకాంతమ్మ, కొడవటి ఏసుపాదం,కొలికపోగు కృష్ణ, పరస పుల్లయ్య, ముచ్చింతల మహేష్,దయ్యాల దేవదాసు, భూక్య చిట్టెమ్మ,డి సుజిని,బి లక్ష్మీ, అడ్డకట్ల కృష్ణవేణి. ఎం శ్రీను. మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వేగుళ్ళ లీలాకృష్ణ బాధ్యతలు



**విజయవాడ, జూన్ 2, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ 38వ చైర్మన్‌గా కోనసీమ జిల్లా మండపేటకు చెందిన వేగుళ్ళ లీలాక్రిష్ణ సోమవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో, పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం చైర్మన్, వేగుళ్ల లీలా కృష్ణ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో నీటి పారుదల అభివృద్ధి సంస్థను ముందుకు నడిపించే బాధ్యతను అప్పగించినందుకు కూటమి ప్రభుత్వానికి కృత్తతలు తెలియచేస్తున్నానన్నారు. తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, కూటమి ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామనాయుడు సహకారంతో సంస్థను విజయపదంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తద్వారా రైతులకు కూడా నిస్వార్ధంగా సేవ చేసి, రైతుల అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి నాదేండ్ల మనోహర్ మాట్లాడుతూ ముందుగా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వేగుళ్ల లీలా కృష్ణను అభినందిస్తూ,గత కొన్ని సంవత్సరాలుగా లీలా కృష్ణ ప్రజలకు చేసిన సేవలకు, తన కష్టానికి తగిన గుర్తింపు లభించినందుకు సంతోషంగా ఉందని భవిష్యతులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవనందించాలన్నారు. అనంతరం రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు శాఖమంత్రి శ్రీ. వాసంశెట్టి సుభాష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, మండపేట శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు, కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యనారాయణ రావు,, ఇతర నాయకులు ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చెప్పట్టినందుకు వేగుళ్ల లీలా కృష్ణకు అభినందనలను తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ఏ. పి. యస్. ఐ. డి. సి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శేషం తిరుమల రావు, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ సుందర చల్లపల్లిలో విక్కుర్తి

**చల్లపల్లి మేజర్ న్యూస్:** చల్లపల్లి హైవే వద్ద స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు సోమవారం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో విక్కుర్తి పాల్గొన్నారు. స్వచ్ఛ సైనికులతో కలిసి ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ చల్లపల్లిలోని జాతీయ ప్రధాన రహదారికి ఇరువైపులా గల ముళ్ళ కంపలు, చెత్తను తొలగిస్తూ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, భారతదేశ స్థాయిలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం ప్రశంసలు అందుకోవడం సంతోషదాయకమన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ పద్మావతిల ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు. ఎటువంటి ఆటంకాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో ఎన్నో సంవత్సరాల నుంచి చల్లపల్లి పంచాయతీ పరిధిలో నిర్విరామంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డిఆర్.కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి, విక్కుర్తి శ్రీనివాస్ సోదరుడు రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, వి.ఎస్.ఆర్ యువసేన సభ్యులు పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీహరి, ఎస్ పున్నయ్య చౌదరి, షేక్ బాజీ, చంటి హోటల్ ప్రసాద్ లతో పాటు స్వచ్ఛ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ టెక్నీషియల్లకు ఉచిత అప్డేట్ ట్రైనింగ్



**నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో కొత పూర్ణా నంద సత్రం హాల్‌లో టీవీ టెక్నీషియన్ల కొరకు ఉచిత అప్డేట్ ట్రైనింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం విజయవాడలో తోటి మెకానిక్‌కు షార్ట్ సర్క్యూట్ వలన ఇంటిలోని సామాన్లు గృహోపకరణములు తగలబడ్డాయి కావున ఆ సభ్యునికి ఆర్థిక సహాయం అందజేశారు. మరో సభ్యుడు ఎంతో కాలంగా కాన్సర్‌తో బాధ పడుతుంటే ఆ సభ్యునికి కూడా ఆర్థిసహాయం అందజేశారు. గత సంవత్సరం విజయవాడలో వరద బాధిత మరో నలుగురు సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ ఎం ఏ పాషా ఆధ్వర్యంలో విజయవాడ యూనియన్ ప్రెసిడెంట్ రియాజ్ గఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని టీవీ టెక్నీషియన్లు,, జిల్లా, విజయవాడ, కార్యవర్గ సభ్యులు, స్టేట్ యూనియన్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాలొన్నారు.అనంతరం పాషాకి, రియాజ్‌కి, మధుసూదన్ రెడ్డికి సన్మానం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు మీటింగ్‌లు ఏర్పాటు చేసుకొనుటకు స్టేట్ యూనియన్‌కు హబ్ విజయవాడ కాబట్టి ప్రభుత్వము వెంటనే విజయవాడలో స్టేట్ యూనియన్ ఆఫీస్ కొరకు ఒక బిల్డింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## జవహర్‌కు ప్రభుత్వ విప్ సౌమ్య శుభాకాంక్షలు



**నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్:** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌గా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల ఎస్సీ సెల్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్ములూరులో ఘనంగా జరిగిన "వికసిత కృషి సంకల్ప అభియాన్" సదస్సు



**గన్నవరం, జూన్ 2, మేజర్ న్యూస్:** బొమ్ములూరు గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారి సహకారంతో కేంద్ర ప్రభుత్వం 700 జిల్లాల్లో శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతో నూతన సాంకేతిక, ప్రభుత్వ పథకాలపై సమాచారం ఇచ్చే నిమిత్తం సోమవారం ఉదయం మండలంలోని ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో "వికసిత కృషి సంకల్ప అభియాన్" సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అతిథిగా పాల్గొన్న ఆదర్శ రైతు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే పరమావధిగా సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయం లక్ష్యంగా పనిచేయటం ఎన్.డి.ఎ. ప్రభుత్వం విధానమని, 2025-26 వ్యవసాయ బడ్జెట్లో 48వేల కోట్లు కేటాయించి చంద్రన్న ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి, ఆర్థిక భద్రతకు పునాదులు వేసిందని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రు.20,000 లు పెట్టుబడి సహాయం అందించేందుకు బడ్జెట్లో 9,400 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. బాపులపాడు ప్రాంతంలో ఆయిల్ పామ్ ఎక్కువగా సాగు చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ కు ఇస్తున్న రాయితీలను రైతులకు క్షేత్ర స్థాయిలో ఉద్యనవన అధికారులు తెలియజేయాలన్నారు. సమావేశంలో పాల్గొన్న ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డా.డి.సుధారాణి మాట్లాడుతూ సస్యపోషణ, సస్యరక్షణ సాంకేతికంగా చేపట్ట టం ద్వారా పురుగు మందుల అవశేషాలు లేకుండా పంట ఉత్పత్తులను సాగు చేయవచ్చని, ఘంటసాల కె.వి.కె. ద్వారా రైతులకు ఇచ్చే సేవలను వినియో గించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం మీద కృష్ణాజిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.పార్థసారధి, పామాయిల్ పంటమీద డా.కళ్యాణ బాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి శ్రీనివాసరావు, పామాయిల్ ప్రముఖ రైతు నాయకులు ధనకోటేశ్వరరావు ప్రసంగించారు. ఈ సమావేశంలో బొమ్ములూరు సర్పంచ్ కాటూరి విజయ భాస్కర్, మండల టి.డి.పి. అధ్యక్షులు రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, మండల రైతు నాయకులు తుమ్మల బ్రహ్మాజీరావు, కొల్లి వెంకట లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ, కొల్లి సత్య నారాయణ, వేనే కృష్ణా రావు బాపులపాడు మండల వ్యవసాయ అధికారి జె.భవాని తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**చందర్లపాడు, జూన్ 2, మేజర్ న్యూస్ :** అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారు అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. చందర్లపాడు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడారు. జూన్ 4న జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పునర్నిర్మాణంపై మన నాయకులు జగన్మోహన్ రెడ్డిగారు దృష్టి పెట్టారని ప్రతి ఒక్కరూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగస్వాములు కావాలని కార్యకర్తలను కోరారు. పార్టీ కార్యకర్తల శ్రేయస్సుకోసం, కూటమి ప్రభుత్వ అక్రమ కేసులను ఎదుర్కోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో లీగల్ టీం, గ్రీవెన్స్ విభాగం వారు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. వారి అక్రమాలను ఎదుర్కోవటానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి, భవిష్యత్తులో పార్టీ అధికారం వచ్చిన తర్వాత ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారో వారికే ప్రాముఖ్యత ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో చందర్లపాడు మండల పార్టీ కన్వీనర్, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

## అనుబంధ విభాగాల అధ్యక్షులతో ఎమ్మెల్సీ సమావేశం



**నందిగామ, జూన్ 2, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అనుబంధ విభాగల అధ్యక్షులతో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. పార్టీ నిర్మాణం లో భాగంగా మన నందిగామ నియోజకవర్గ అనుబంధ విభాగల అధ్యక్షులు నియామకం పూర్తి అయ్యాయని తెలిపారు. కొత్తగా నియమించిన అనుబంధ విభాగల అధ్యక్షులకు అరుణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ సంస్థగత నిర్మాణంలో భాగంగా నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగాలను బలోపేతం చేయటానికి కమిటీల నిర్మాణం ముఖ్యమైన ప్రక్రియ అని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ అనుబంధ విభాగాల అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి అనుబంధవిభాగ అధ్యక్షుడు వారి కేటాయించిన బాధ్యతలను చిత్తశుద్ధితో, అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. అధికారపక్షం అక్రమాలను ఎండగట్టి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు అండగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందనే భరోసాని వారికి కలిగించాలని పేర్కొన్నారు. మీరంతా క్షేత్రస్థాయిలో శక్తివంచన లేకుండా కృషి చేయాలని, భౌవిష్యత్తులో మీ అందరికి సుముచిత స్థాయి, గుర్తింపులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నందిగామ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 26అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో కూటమి నాయకుల కోలాహలం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ ప్రమాణ స్వీకార ర్యాలీ ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఆరు మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చల్లపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. యువత వేలాదిగా తరలివచ్చి కేరింతలు కొడుతూ పార్టీ పాటలకు చిందులు వేస్తూ హుషారుగా ముందుకుసాగారు. ర్యాలీపై జనసైనికులు పూలవర్షం కురిపించారు.

JIVORA

## పత్తి సాగు కోసం పురుగుమందు జివోరాను ఆవిష్కరించిన క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్

**గుంటూరు మేజర్ న్యూస్ :** తన పురుగుమందుల పోర్ట్‌ఫోలియోను విస్తరించడంపై తదేక దృష్టితో, భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ రసాయన ఉత్పత్తుల సంస్థ క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ (సీసీపీఎల్), ఒక ప్రధాన పరిశోధన ఆధారిత పురుగుమందు రకాన్ని ఆవిష్కరించినట్లు ప్రకటించింది. భారతదేశ పంట సంరక్షణ మార్కెట్ సీఏజీఆర్ 4.35 శాతంతో, 2025లో 2.59 బిలియన్ డాలర్ల నుండి 2030 నాటికి 3.21 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయబడిన సమయంలో ఈ ఆవిష్కరణ చోటు చేసుకుంది. ఈ విభాగంలో తన వృద్ధిని మరింతగా పెంచుకోవడానికి, మార్కెట్ లీడర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి సీసీపీఎల్ తదుపరి తరం పురుగుమందు జివోరాను ఆవిష్కరించింది, ఇది పత్తిలో రసం పీల్చే తెగుళ్ల వల్ల పెరుగుతున్న సవాళ్లను పరిష్కరించడానికి రూపొందించబడింది.

## ఎన్ఈపీ 2020 లక్ష్యాలను సాధించేలా యూనివర్సిటీలకు ఎన్ఐఏటీ చేయూత



**గుంటూరు మేజర్ న్యూస్:** నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020 మార్గదర్శకత్వంలో భారతదేశ విద్యా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ మార్పులో యూజీసీ, ఏఐసీటీఈ సంస్థలు విద్యను నైపుణ్యానికి పెద్దపీట వేసేలా మార్చేందుకు ఎంతగానో కృషి చేస్తూ అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఈ ఆశయాన్ని వేగంగా ముందుకు తీసుకు వెళ్లడానికి నెక్ట్‌వేవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ (ఎన్ఐఏటీ) ప్రారంభించిన యూనివర్సిటీ భాగస్వామ్య మోడల్‌ను భారతదేశంలోని పలు యూజీసీ అప్రూవ్డ్ యూనివర్సిటీలు అమలు పరుస్తున్నాయి. నైపుణ్య ఆధారిత విద్యకు దేశవ్యాప్తంగా అనుకరించదగినదిగా ఈ మోడల్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. విద్యార్థులకు చక్కటి కెరియర్ ఫలితాలు తీసుకువచ్చేలా యూనివర్సిటీలను బలపరచడమే ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యమని నెక్ట్‌వేవ్, ఎన్ఐఏటీ కో ఫౌండర్ మరియు సీఈవో రాహుల్ అత్తులూరి అన్నారు. 'ఒక వైపు యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్‌ను తమదైన విధంగా కొనసాగిస్తుంది. మరో వైపు విద్యార్థులు ఇండస్ట్రీకి సిద్ధమవ్వడానికి అవసరమైన ప్రతిదీ హ్యాండ్స్-ఆన్ స్కిల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ప్రాక్టీషనర్ల నుంచి సెషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్మెంట్స్ ఇలా కావలసిన అన్నింటిలో ఎన్ఐఏటీ తోడ్పాటునందిస్తుంది' అని ఆయన తెలిపారు.

## ఘనంగా గోపు పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు



**నందిగామ, జూన్ 2,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారస్తులు, మాజీ కోఆప్టెడ్ కౌన్సిలర్, ఆర్యవైశ్య ప్రముఖులు గోపు పూర్ణచంద్రరావుకి హృదయపూర్వక 69వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రైతు పేట వారి స్వగృహంలో ఆర్యవైశ్య ప్రముఖులు విచ్చేసి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు అందజేసి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శాలువాతో సత్కరించారు. కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్యుల సంఘ నాయకుల సమక్షంలో సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఏచూరి రాము, మారం అమరయ్య, పబ్బతి రాజేష్, కొప్పు మురళి, పబ్బతి గుప్తా, పబ్బతి కిషోర్, కేతేపల్లి సత్యం, చల్లా అనీల్, చల్లా శ్రీను, పబ్బతి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు మచిలీపట్నంకు 'భైరవం' చిత్ర యూనిట్ రాక




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మసులా బీచ్ ఫెస్టివల్ -2025 ప్రమోషన్స్ లో భాగంగా ఇటీవల విడుదలై విజయవంతం ప్రదర్శితమవుతున్న 'భైరవం' చిత్ర యూనిట్ మంగళవారం మచిలీపట్నం రానుంది. నగరంలో నిర్వహించే 2కే రన్ లో భైరవం సినీ హీరోలు నారా రోహిత్, మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, దర్శకుడు కనకమేడల విజయ్ పాల్గొనున్నారు. ఉదయం 8గంటలకు కోనేరుసెంటర్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు 2 కే రన్ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ రన్ లో నగర ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రైతుల సమస్యలను పరిష్కరిస్తాం.. : జిల్లా కలెక్టర్



**పెదపారుపూడి జూన్ 2 మేజర్ న్యూస్:** రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు భరోసా కల్పించారు. సోమవారం ఉదయం ఆయన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామ పరిధిలోని పొలాల వద్ద గత బుడమేరు వరదలకు మురుగు కాలువకు పడిన గండ్లను పరిశీలించారు. వచ్చిన వరదలకు నీరు సరిగా ముందుకు పారక, కాలువ కట్టలు తెగిపోవడంతో పంటలు పూర్తిగా మునిగిపోయి నష్టపోయామని, మరల అలాంటి నష్టం వాటిల్లకుండా కాలువ కట్టలను బలోపేతం చేసి తమను ఆదుకోవాలని రైతులు కలెక్టర్ ను కోరారు. వాటి మరమ్మతుల కోసం ఏ ఏ నిధులు అందుబాటులో ఉన్నది జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడామని, గండ్లను పూడ్చి, కాలువ గట్ల బలోపేతానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా రైతు సేవ కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో లేవని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, రైతులకు అవసరమైన విత్తనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, తద్వారా పంటలు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడేందుకు ఎక్కువ అవకాశం ఉందని సూచించారు. ప్రభుత్వం ఆదుకోకపోతే పంట విరామమేనని ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ ఎదుట తమ ఆవేదనను వెలిబుచ్చారు. గత వర్షాకాలంలో ఈ గ్రామంలో సుమారు 1000 ఎకరాలకు పైగా ఒక గింజ కూడా ఇంటికి తెచ్చుకోలేదని, బుడమేరు వరద నుంచి తమ గ్రామాన్ని, రైతులను కాపాడాలని కలెక్టర్ కు తమ గోడును గ్రామస్తులు, రైతులు వినిపించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రస్తుతం వ్యవసాయ సీజన్ మొదలవుతోందని, రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, తక్షణమే ముంపు నివారణ చర్యలు తీసుకుంటుందని డ్రైనేజ్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి విత్తనాలు కూడా సరఫరా చేయుటకు కృషి చేస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం జవాబుదారి ప్రభుత్వమని, బాధ్యతతో వ్యవహరిస్తుందని, ప్రభుత్వం మీద రైతులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆకాంక్షను నెరవేరుస్తామన్నారు. త్వరలోనే కాలువ గట్లను బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రమణ్యం, జలవనరుల శాఖ ఈఈ కిరణ్ బాబు, మండలం తహసిల్దార్ వై.రంగారావు, ఎండిఓ మల్లేశ్వరి, డ్రైనేజీ ఎఇఇ ఉదయ్ కిరణ్, గ్రామ సర్పంచ్ జూపల్లి శేఖర్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్క కౌలు రైతుకి కౌలు కార్డు ఇవ్వాలి

**వీరులపాడు, జూన్ 2,మేజర్ న్యూస్ :** మండలంలో జుజ్జూరు కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఇన్చార్జి తహసీల్దార్ నాగరాజుకు కౌలు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. రైతుకు కౌలు కార్డు ఇవ్వాలని భూ యజమాని సంతకం తొలగించి గ్రామసభల ద్వారా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ 20,000/ రూపాయలు ప్రతికౌలు రైతుకు ఇవ్వాలని ఓసి కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వాలి వాస్తవ సాగుదారుల పేరు మీదే ఈ క్రాప్ నమోదు చేయాలి. భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలి. రైతులు సాగుదారుల పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలి అని కోరుతూ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు కి కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, పల్లికంటి విల్సన్, తదితరులు మెమోరాండం ఇవ్వటం జరిగింది.



# ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం



**నియోజకవర్గంలో ఏడాదిలో రూ.100 కోట్ల అవినీతి**

**ఉద్యోగుల బదిలీలకు తండ్రికి ఒక కవరు, కుమారునికి మరొక కవరు**

**పామర్రు నియోజకవర్గంలో అవినీతిపై వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి కైలే ఆరోపణలు**

**పామర్రు జూన్ 2 మేజర్ న్యూస్:** అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోనికి వచ్చి ఏడాది గడిచినా వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పామర్రు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ విమర్శించారు. సోమవారం పామర్రు లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆనాడు పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు కు వెన్నుపోటు పొడిచారని, ప్రస్తుత పామర్రు శాసనసభ్యులు నియోజకవర్గ ప్రజలకు ఏడాది కాలంలోనే వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే దాదాపు 100 కోట్ల రూపాయలను స్థానిక శాసనసభ్యులు అక్రమంగా సంపాదించారని ఆయన ఆరోపణలు చేశారు. ప్రతి గ్రామంలోనూ అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టటంతో పాటు కృష్ణా నది కరకట్ట వెంబడి ఇసుక, బుసుక రాత్రికి రాత్రి అక్రమంగా తరలిస్తూ కోట్లాది రూపాయలను ఆ పార్టీ నాయకులు, శాసనసభ్యుడు ఆర్జిస్తున్నారని విమర్శించారు. కోర్టుకు వేసవి సెలవులు పూర్తయిన అనంతరం దీనిపై తాము ప్రజాప్రయోజన వ్యాజ్యం కింద కేసులు వేయబోతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ అక్రమంగా చెరువులు తవ్వి అటు పంచాయతీకి గాని, ఇటు గనుల శాఖకు గాని ఎటువంటి నిధులు చెల్లించడం లేదని ఈ నిధులన్నీ ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, స్థానిక శాసనసభ్యులకు స్వంతమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా తమ బదిలీల కోసం విజయవాడలో తండ్రికి ఒక కవరు, పామర్రులో కుమారునికి ఒక కవర్ వంతున ఇవ్వవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉద్యోగులు ఎక్కడైనా విధి నిర్వహణ చేయవలసిందేనని, అటువంటి వారు కవర్లు ఇవ్వాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. తమ విధులను సక్రమంగా నిర్వహించే ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు కవర్లు ఇవ్వవలసిన అవసరం ఏముందని, ఈ విషయాన్ని ఉద్యోగులు గమనించుకోవాలని సూచించారు. అలా కాకుండా కవర్లు ఇచ్చామని చెబుతూ అవినీతికి పాల్పడటం సహించలేని విషయమని పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గంలో మండలానికి ఒక ఎమ్మెల్యే ఉన్నారని, వారు ఉద్యోగుల బదిలీలు, గ్రామాల్లో మట్టి తవ్వకాలు, చిన్న చిన్న ఉద్యోగాల కోసం (గ్రామాల్లో బుక్కు కీపర్లు, ఉపాధి హామీ పథకం మేట్ లు) కూడా లక్షల్లో వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను ఏది అమలు చేయని కారణంగా ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవం పేరుతో నిరసన కార్యక్రమాలను తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో నియోజకవర్గ పరిధిలోని నాయకులు ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. నియోజకవర్గం లోని ప్రజలందరూ గత సంవత్సర కాలంలో జరిగిన మోసం, అబద్దాలను గ్రహించి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మసులా బీచ్ ఫెస్ట్




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 'ఇది మన ఊరు.మన పండుగ' నినాదంతో ఈ నెల 6, 7, 8వ తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరం వద్ద నిర్వహించనున్న మసులా బీచ్ ఫెస్ట్ – 2025ను జయప్రదం చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. సోమవారం స్థానిక జెడ్పీ కన్వెన్షన్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావుతో మసులా బీచ్ ఫెస్ట్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. బీచ్ ఫెస్టివల్ కు ఒక రోజు ముందుగా 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు నేషనల్ వాటర్ స్పోర్ట్స్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ, క్రీడల ప్రాధికార సంస్థ, కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంగినపూడి బీచ్ ను ప్రపంచంలోనే ముఖ్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామన్నారు. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద ఈవెంట్‌గా మసులా బీచ్ ఫెస్టివల్ ఉంటుందన్నారు. నేషనల్ వాటర్ స్పోర్ట్స్ గా సీ కయాకింగ్, బీచ్ కబడీ నిర్వహించనున్నామని, స్టేట్ స్పోర్ట్స్ గా బీచ్ వాలీబాల్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలను రాష్ట్రంలోనే తొలిసారిగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 24 రాష్ట్రాల నుండి 2వేల మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు రానున్నారని తెలిపారు. వీరికి అవసరమైన భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వీటితోపాటు ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశామన్నారు. 5వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో 60 అడుగుల ఎత్తులో అమరావతి అసెంబ్లీ నమూనాతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరిస్తామన్నారు. 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో వాటర్ స్పోర్ట్స్ ను ప్రారంభిస్తామన్నారు. 6వ తేదీ సాయంత్రం నుండి తెలుగు సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. తెలుగు వారి రుచులు, ప్రత్యేకంగా బందరు రుచులు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో సుమారు 100కి పైగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే భారతదేశంలో ప్రత్యేకమైన రుచులతో కూడిన ఆహార పదార్థాలతో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏడు జోన్లలో ఫుడ్ స్టాల్స్ ఉంటాయన్నారు. ఫెస్టివల్ కు వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో పర్యాటకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వన్ వే ట్రాఫిక్ ను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మసులా బీచ్ ఫెస్ట్ కు సంబంధించి ప్రతి కార్యక్రమాన్ని కూడా లైవ్ టెలికాస్ట్ చేస్తామన్నారు. సముద్ర స్నానాలకు వెళ్లే వారికి మెరైన్ అధికారులు సహకారం అందిస్తున్నారన్నారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించవచ్చని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని మంత్రి కోరారు. పర్యాటక కార్యక్రమంగా మాత్రమే కాకుండా సరికొత్త ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా మసులా బీచ్ ఫెస్టివల్ మారబోతుందని మంత్రి రవీంద్ర అన్నారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నుముక

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మునేశ్వరరావు లాంటి కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి కోడూరు మండలం నుంచి దాదాపు 388 కిలోమీటర్ల సైకిల్ పై వెళ్లిన ధూళిపూడి మునేశ్వరరావును సోమవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోమంది కార్యకర్తల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే వైసీపీ అరాచక పాలన అంతమైందని అన్నారు. వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు పతనమయ్యాయని, రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. ప్రజలు రాజారెడ్డి రాజ్యాంగానికి వ్యతిరేకంగా గడచిన ఎన్నికల్లో వైసీపీని ఓడిస్తే బుద్ధి తెచ్చుకోకుండా ప్రజల తీర్పును అపహాస్యం చేసేలా వెన్నుపోటు దినం అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజలకు అన్నివిధాలా వెన్నుపోటు పొడిచింది జగన్మోహనరెడ్డి అని నమ్మే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోకుంటే ప్రజలు ఆ పార్టీని పూర్తిగా భూస్థాపితం చేసేందుకు



సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, కర్రా సుధాకర్,మండలి రామ్మోహన్ రావు,పిల్లి మల్లికార్జున రావు, పరిశె మౌళి,ఉప్పల ప్రసాద్, దాసినేని శ్రీనివాసరావు, దాసినేని సాంబయ్య, కొండవేటి మధు,మేడికొండ విజయ్,కోట సాయి, గుంటూరు వినయ్,మట్టా నర్సయ్య, చిల్లిముంత శ్రీనివాసరావు,యార్లగడ్డ శేష, మోతుకూరి అంకలరావు,ఒగ్గు కోటయ్య,కాకర్ల దుర్గా నాగేశ్వరరావు,శొంఠి శివయ్య,యార్లగడ్డ రుక్మనేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పంచాయతీలోనే దాహం దాహం

**నాలుగు రోజులుగా జనం తహతహ**

**ఇదీ నాగేశ్వరావుపేట పంచాయతీ**

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట అంటే.. స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సొంతూరు. ఇక్కడే ఆయన కార్యాలయం కూడా ఉంది. ఇదేమీ ఖర్మమో? గత నాలుగు రోజులుగా గుక్కెడు నీళ్ల జనం దాహంతో అల్లాడిపోతున్నారు. నిజానికి నాగేశ్వరావు పేట ఎమ్మెల్యే కాగిత కృష్ణా ప్రసాద్ సొంత పంచాయతీలోనే జనం తాగు నీటి కోసం అల్లాడిపోవటం విశేషం. రెండు రోజులకోసారి అరగంట చొప్పున వీధి కుళాయిల్లో నీరు సరఫరా చేస్తున్నారు. పోనీలే అని జనం సర్దుకున్నారు. కానీ నాలుగు రోజులుగా కుళాయిల్లో నీరు సరఫరా నిలిచిపోయింది.

**అక్రమ కనెక్షన్ లే కారణం..** ఈ పంచాయతీలో కొందరు అధిక మొత్తంలో ముడుపులు కొట్టేసి అక్రమ నీటి కనెక్షన్ లు ఇవ్వడంతో నీటి సరఫరా బాగా తక్కువ వస్తుందని స్థానికులు, మహిళలు ఆందోళన చెందుతున్నారు. అక్రమ నీటి కలెక్షన్ పై భారీగా వసూలు పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో తాగునీటి కోసం డబ్బులు ఖర్చు పెట్టి స్థానిక మినరల్ వాటర్ ప్లాంట్ లను జనం ఆశ్రయిస్తున్నారు. డబ్బులు తీసుకుంటూ వాటర్ ప్లాంట్ లలో నాణ్యతలేని నీటిని అందిస్తున్నారని విమర్శలున్నాయి.



**వాటర్ ప్లాంట్ల దోపిడీ..**

ఇదే అదును చూసుకొని వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజల నుంచి వారికి ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు గుంజుకుంటున్నారు. వాటర్ ప్లాంట్లపై అధికారులు ఎటువంటి నిఘా లేకపోవడంతో మినరల్ వాటర్ ప్లాంట్ లు యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయం చూస్తుంటే తాగునీటి సరఫరా చేసే పంచాయతీ పంపు ఆపరేటర్లతో స్థానిక వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో కుమ్మక్కైనట్లు పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని వాటర్ ప్లాంట్లయితే వారికి ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి వాటర్ ప్లాంట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. అదే రీతిలో పంచాయతీ కుళాయిల్లో తాగు నీరు సరఫరా చేయాలని వేడుకొంటున్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నాలుగవ రోజు సాయంత్రానికి త్రాగునీటి కుళాయిల ద్వారా సరఫరా చేశారు.

## విద్యావేత్త చిరంజీవిని కుమారి అస్తమయంతో దిగ్భ్రాంతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ విద్యావేత్త, జాతీయ వాది, సంఘ సేవకురాలు పి.చిరంజీవిని కుమారి అస్తమయ వార్త తనను ఎంతో దిగ్భ్రాంతి పరిచిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాకినాడ వెళ్లినప్పుడు వారింటికి వెళ్లితే 94 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ తెలుగు భాషాభివృద్ధికి, యువతలో నైతికాభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారన్నారు. తెలుగు సాహిత్యానికి విశేష సేవలందించారని, తూర్పు గోదావరి జిల్లా చరిత్రను గ్రంథస్థం చేయించారన్నారు. వారు చేపట్టిన ప్రతి కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసేవారన్నారు. కాకినాడ కాంగ్రెస్ శత వార్షికోత్స వాలను ఘనంగా నిర్వహించారని, తన అభ్యర్ధన మేరకు ఆమె భర్త పి.యస్.శర్మ రచించిన "భారత స్వాతంత్ర్య సమరాంగణంలో గోదావరి తీరం" గ్రంథాన్ని పునర్ముద్రణ చేశారని తెలిపారు. వారి మృతి వ్యక్తిగతంగా నాకు తీరని లోటు అని, వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్దిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**కంచికచర్ల జూన్ 2 మేజర్ న్యూస్ :** కంచికచర్లలో కృషీ వికాస్ కేంద్రము గరికపాడు వారి ఆధ్వర్యంలో ప్రీ ఖరీఫ్ క్యాంపెయిన్ లోభాగంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఖరీఫ్ సీజన్ లో సూచించిన మోతాదులో ఎరువుల వాడకం,జీవన ఎరువులు వాడటం ద్వారా నేల ఆరోగ్యం కాపాడుకోవడం గురించి అవగాహన కల్పించారు.అలాగే రైతులకు పంట నమోదు అవశ్యకత, నేల సంరక్షణ, సబ్సిడీ లో అందుబాటులో ఉన్న వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు,రైతులకు సబ్సిడీ మీద తైవాన్ స్ప్రేయర్, ట్రాక్టర్ పరికరాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిభ శ్రీ, సైంటిస్ట్, లాంపారం గుంటూరు, డాక్టర్ మహిషాసైంటిస్ట్, సిటిఆర్ఐ రాజమండ్రి,ప్రభావతి, సైంటిస్ట్, కె.వి.కె, గరికపాడు,నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచలకుల డాక్టర్ ఐ కె. శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకు లు,వెంకట్ రావు, మండల వ్యవసాయ అధికరి కె. విజయ్ కుమార్, ఉద్యవన శాఖ అధికారి నీలిమ, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ముఖ్య గమనిక, రేపు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం,పరిటాల గ్రామం లో ఉదయం 9 గంటలకి షెడ్యూల్ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పేరిందేవి సంయుక్త కార్యదర్శి వ్యవసాయ శాఖ, న్యూఢిల్లీ హాజరు అవుతారు.

## పాగోలులో డ్రైనేజీ నిర్మాణపు పనులు ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల పరిషత్ 15వ ఆర్థికసంఘం నిధులతో పాగోలు గ్రామంలో రెండు డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు ఎంపీటీసీ మేకా సత్యనారాయణ ప్రసాద్(బంగారుబాబు) తెలిపారు. రూ.5లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పనులను సోమవారం పూజలు చేసి ప్రారంభించారు. సుమారు నాలుగు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే రెండో డ్రైనేజీ పనులు సైతం త్వరలో ప్రారంభించనున్నట్లు బంగారుబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఏఈ భోగాది జగత్, కార్యదర్శి పిట్టి రాంబాబు, టీడీపీ నేత వేమూరి రమేష్బాబు, మంగళాపురం సర్పంచ్ దొక్కు నాగేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు చల్లపల్లిలో మెగా జాబ్ మేళా

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో మంగళవారం మెగా జాబ్మేళా నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివ ప్రసాద్, ప్రిన్సిపాల్ పి.రమేష్బాబులు తెలిపారు. సీఐఐ మోడల్ కెరీర్ సెంటర్ విజయవాడ వారి నిర్వహణలో జరిగే ఈ జాబ్ డ్రైవ్లో 10 కంపెనీల ప్రతి నిధులు పాల్గొంటారనీ, టెన్త్, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, డిగ్రీ, బి.టెక్, ఫార్మా చదివిన యువతీయువకులు పాల్గొనవచ్చన్నారు. ఇంటర్వ్యూలకు వచ్చేవారు రెస్యూమ్ హార్డ్కపీలు, ఆధార్ కార్డు, పాస్పోర్టు ఫొటో, సర్టిఫికెట్లతో హాజరు కావాలనీ, ఉదయం 9గంటల నుంచీ సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని వివరించారు. చల్లపల్లి పరిసర ప్రాంతా ల యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్..





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 02, మేజర్ న్యూస్ :** స్టార్టప్‌లు, ఆవిష్క రణలకు రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో సరికొత్త ఊపు రానుందని.. ఈ హబ్‌తో పారిశ్రామిక రంగం రూపురేఖలు సమూలంగా మారనున్నాయని.. ఇందుకు సంబంధించి విజయవాడ స్పోక్ కార్యాలయ పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం టాటా ఇన్నొవేషన్ హబ్ - స్పోక్ కార్యకలాపాల నిర్వహణకు అవస రమైన కార్యాలయం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ఎనికేపాడులోని ఓ భవనాన్ని కలెక్టర్ లక్ష్మీశ అధికా రులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌టీఐ హెచ్ కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభిం చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నాలుగైదు రోజుల్లో నాలుగో అంతస్తులోని ఒక బ్లాకు పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. స్టార్టప్, ఆవిష్కరణల వ్యవస్థలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అత్యుత్తమ విధానాలను అమలు చేయ డంతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం అమరావతిలో రతన్ టాట్ ఇన్నొవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ హబ్‌కు అనుసంధానంగా విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపూర్‌లో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్య సాధనకు, స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతను సాకారం చేయడంలో ఇన్నొవేషన్ హబ్ కీలకంగా నిలవనుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తహసీల్దారు బి.సుగుణ, ఆర్ అండ్ బీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా





## షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్

**విజయవాడ, జూన్ 02, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ ఫ్లోర్ గల ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కుటుంబ సభ్యుల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మా ట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా కూటమి ప్రభు త్వం పని చేస్తుందన్నారు.. రాష్ట్రం లోని దళితులందరూ కూటమి పాలనలో ఏంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగాయన్నారు.. రాజకీయా లకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కేఎస్ జవహర్ తెలిపారు. ముందుగా ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా కేఎస్ జవహర్‌ను నియమించటం దళితులందరికీ సంతోషదాయక మన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయు లు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా లు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూ టీ డైరెక్టర్ బత్తుల జీవపుత్ర కుమార్, చైర్మన్ పీ.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదిత రలు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బం డారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యా రాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చైర్మన్‌ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండరాదు






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షపునీటి నిల్వలు రోడ్డు పైన ఉండకుండా చర్యలు తీసుకునేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ కృష్ణవేణి క్లాత్ మార్కెట్ ఔట్ఫాల్ డ్రైన్, ఆర్టీసీ రోడ్ వర్క్ షాప్ అన్న క్యాంటీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల పైన నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకునే దిశగా అధికారులు పనిచేయాలన్నారు అవుట్ఫాల్ డ్రైన్లో, ఎటువంటి వ్యర్థాలున్నా త్వరితగతిని తొలగించాలని, డీసిల్టింగ్ ప్రక్రియను నిరంతరం చేస్తుండా లన్నారు. వర్షపు నీరు రోడ్డుపైన నిలవకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రజారోగ్యం ఇంజనీ రింగ్ సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆ పరిష్కారం తమకు తెలిపేందుకు వెనకాడ రాదని వారిని సూచిం చారు. తదుపరి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్‌లోగల అన్న క్యాంటీన్ పరిశీ లించారు. అన్న క్యాంటీన్లో పరిశు భ్రమైన వాతావరణం నెలకొల్పాలని పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ తాగునీటి సరఫరా వాడు నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం ఉండకుండా చూసుకోవాలని సమయానికి ఆహారం ప్రజలకు అందేటట్టు చూసుకోవాలని ఆహార ఇటువంటి లోపం ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ఉండాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా..



## జాయింట్ కలెక్టర్‌గా ఎస్.ఇలక్కియ బాధ్యతల స్వీకరణ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 2, మేజర్ న్యూస్ :** కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్య తలు స్వీకరించినందుకు చా లా ఆనందంగా ఉందని.. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులతో కలిసి కృషిచేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. ఎస్.ఇలక్కియ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని జేసీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇలక్కియ మాట్లాడుతూ శూన్య పేదరికంతో పాటు స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించనున్నట్లు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొ న్నారు. గతంలో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా, కాకినాడ జిల్లా జా యింట్ కలెక్టర్‌గా పనిచేసినట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలె క్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇలక్కియ.. కలెక్టర్ డా. జి.లక్ష్మీ శను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన జా యింట్ కలెక్టర్‌కు విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపా రావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెం డెంట్లు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే సుజన చౌదరి జన్మదిన వేడుకలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ సుజన చౌదరి పుట్టినరోజు సందర్భంగా విజయవాడ పాత రాజరాజేశ్వరి పేట 56వ డివిజన్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కేదారేశ్వరపేట మండల అధ్యక్షుడు మాగులూరి లావిన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల్లో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి నున్న కృష్ణ, బీజేపీ వైస్ ప్రెసిడెంట్ గాయత్రి, మోహన విజయ్, జ్యోతుల విజయ్ రాజు, సీనియర్ నాయకులు డివిడి ప్రసాద్, దిలీప్, పుల్లర్ కట్, మైనారిటీ నాయకురాలు అస్మతున్నేసా, వసుంధర, కూటమి నాయకులు దనేకుల సుబ్బారావు, రౌతు వాసు, శ్యాము తదితరులు పాల్గొ న్నారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమా నులు ఎమ్మెల్యే సుజన చౌదరికి హృద యపూ ర్వక జన్మదిన శుభా కాంక్షలు తెలియ జేశారు. అనంతరం



సామాజిక బాధ్యతగా పేదలకు దాదాపు వంద మందికి పైగా చీరలు, దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం ప్రజల హృదయాలను గెలుచుకుంది. నున్న కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని స్థానికులు పేర్కొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999